## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**ఆదిభట్ల జనవరి26,ప్రభాతవార్త :** క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆదిభట్ల మున్సిపాలిటీలో 75వ సంవత్సరం రిపబ్లిక్ డే సందర్భంగా ఆదిభట్ల ప్రీమియర్ లీగ్ సీజన్ 7ను ఎమ్మెల్యేమల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు క్రీడలు ఎంతో అవసరమని క్రీడలు ఆడుకోవడానికి క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ప్రతి ఒక్క యువకులు పాల్గొని క్రీడాస్ఫూర్తితో అంచలంచలుగా ఎదిగి జిల్లా, రాష్ట్ర స్థాయి లెవెల్‌లో మంచి పేరు సంపాదించుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్,భూపతి ,మహిపాల్,ఎద్దుళ్ల పాండురంగారెడ్డి, ముత్యాల రాజశేఖర్,సీనియర్ కార్యకర్తలు,యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## రక్తదానం ప్రాణదానంతో సమానం : ఆర్బీఎల్ సిఈఓ

**తాండూరు, జనవరి 26, ప్రభాతవార్త :**

రక్తదానం ప్రాణదానంతో సమానమని రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని మార్వాడి యువమంచ్ తాండూరు శాఖ ఆద్వర్యంలో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని బాలాజి మందిర్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆర్బీఎల్ సిఈఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని రక్తదానం చేశారు. అదేవిదంగా ఆర్బీఎల్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సుమారు 20మంది సిబ్బం దితో రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. ఆపద సమయంలో ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని గుర్తు చేశారు. మర్వాడి యువమంచ్ ఆద్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియా డారు. మంచ్ చేస్తున్న సేవాకార్యరకమాలకు తనవంతు సహాకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మార్వాడి యువమంచ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 26 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి ఒక్కరం స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత కార్యాలయాల సముదాయంలో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కె.శశాంక త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముం



ఉత్తమ సేవ పురస్కారాలను అందజేస్తున్న కలెక్టర్ కె.శశాంక

దు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఇబ్రహింపట్నం, తెలంగాణ మోడల్ స్కూల్ శంకర్‌పల్లి,శ్రీగాయత్రి స్కూల్, బడంగ్‌పేట, కేజీబీవీ ఆమన్‌గల్, గవర్నమెంట్ చిల్డ్రన్ హోమ్ మొయినాబాద్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ కె.శశాంక ప్రశంసా పత్రాలు బహుకరించారు. అనంతరం ఉత్తమ సేవ పురస్కారాలను అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, భూపాల్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డిసిపి సునితారెడ్డి, బడంగ్ పేట మున్సిపాలిటీ మేయర్ చిగురింత పారిజాత, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సైబరాబాద్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

#### 18 మంది పోలీసులకు సేవా పతకాలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్,జనవరి 26 ప్రభాతవార్త :** సైబరాబాద్ పోలీస్ కమీషరేట్లోని ఫరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరి గాయి. ముందుగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...1950 జనవరి 26న మనకు రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. మన స్వాతంత్ర సమరయోధులను తీసుకువచ్చిన రాజ్యాంగం ద్వారానే ఇప్పుడు ఒక ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. దేశంకోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగుదామన్నారు. రాజ్యాంగం ద్వారానే మనమంతా ఒక్కటిగా ఒకే దేశంలో ఉంటున్నామన్నారు. అనుసరించి కొన్ని చట్టాలు ఉంటాయని, ఆ చట్టాల ద్వారానే ప్రజలందరూ ఒక క్రమ బద్దమైన పద్దతి ప్రకారం జీవన విధానం కొనసాగిస్తున్నామని తెలిపారు. పోలీసులు ప్రజల ధనమన, ప్రాణాలకు రక్షణగా ఉంటారన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రతీ ఒక్క పౌరుడు చట్టాలను అనుసరించి ఆత్మగౌరవంతో జీవిస్తారన్నారు. పోలీసులు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్దంగా నడుచుకుంటామని కంకణ బద్దులవ్వాలన్నారు. ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ సేవలు కనబర్చిన 18 మంది పోలీస్ సిబ్బందికి అతి ఉత్కృష్ట సేవా పతకాలను సీపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ ట్రాఫిక్ సీపీ నారాయణ్ నాయక్, సైబరాబాద్ క్రైమ్స్ నర్సింహ్మా, డిసిపి అడ్మిన్ రవి చందన్‌రెడ్డి, బాలానగర్ డిసిపి శ్రీనివాస్, మాదాపూర్ డిసిపి జి.వినీత్, శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, మేడ్చల్ డిసిపి నితికాపంత్, ట్రాఫిక్ డిసిపి డి.వి.శ్రీనివాస్‌రావు, డిసిపి సైబర్ క్రైమ్స్ కె.శిల్పవల్లి,విమన్, చైల్డ్ సేఫ్టీ డిసిపి సృజనకర్ణం, డిసిపి అశోక్, రాజేంద్రనగర్ ఏడీసిపి రష్మి పెరుమాళ్, మాదాపూర్ ఏడీసిపి ట్రాఫిక్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ ఏడీసిపి ట్రాఫిక్ వేణుగోపాల్ రెడ్డి,సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసిపి,ఏడీసీపీలు, ఏసీపీలు,సీఏవోలు, సెక్షన్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీ అవినాష్ మహంతి

# అభివృద్ధి పథంలో మేడ్చల్

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

### కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పాల్గొన్న మేడ్చల్ డిసిపి,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 26, ప్రభాతవార్త**

జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. జిల్లాను మరింత అభివృద్ది చేయటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉండి సహకరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ వద్ద గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ గౌతమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తరువాత పోలీసుల నుంచి గౌరవవందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ స్వతంత్ర దేశంగ ఆవిర్భవించిన భారతావని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, అభివృద్ధి ఫలాలను అన్ని వర్గాల వారికి అందించటానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లాంటి మహనీయులు రూపొందించిన రాజ్యాంగం ద్వారా 1950జనవరి 26న గణతంత్ర దేశంగ ప్రకటించుకోవటం జరిగిందన్నారు. సమగ్ర అభివృద్ధికి మెరుగైన సేవలు లక్ష్యంగ ప్రభుత్వం ప్రతి నాలుగు నెలల కోసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రజల వద్ద నుంచి అభయహస్తం పథకంలో భాగంగ ఆరు గ్యారంటీ స్కీంల కింద లబ్ది పొందటానికి జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి ధర ఖాస్తులు స్వీకరించటం జరిగిందన్నారు. వాటిని కంప్యూ టరీకరణ చేసి పథకాల వారీగ వివరాలు ప్రభుత్వానికి సమర్పించటం జరిగిందన్నారు. మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ 5లక్షల నుంచి 10లక్షల రూపాయలను ఆరోగ్యసేవలు పొందటానికి ప్రభుత్వం పెంచిందన్నారు. జిల్లాలో టిఎస్ ఐపాస్ కింద 2014చట్టం కింద ఇప్పటివరకు 6వేల 277ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వివిధ శాఖల నుంచి 10వేల793అనుమతులు ఇవ్వటం జరిగిందన్నారు. జిల్లా 793అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు తల్లులకు ఆహారం,ఆరోగ్యసేవలను అందిస్తూ పోషకాహార స్థాయిలను మెరుగుపర్చటం జరుగుతుందన్నారు. జిల్లాలోని 61 గ్రామపంచాయతీలలో హరితహారం కోసం నర్సరీల్లో మొక్కల పెంపకాలు జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో అటవీశాఖ ద్వారా 72లక్షల83వేల మొక్కలు నాటటం జరిగిందన్నారు. జిల్లాలో లక్షా46వేల మందికి వృద్దాప్య,వితంతు, ఒంటరి మహిళలకు నెలకు 2వేల 16రూపాయలు చొప్పున, వికలాంగులకు 4వేల16 రూపాయలు చొప్పున ప్రతి నెల 33కోట్ల రూపాయలు ఫింఛన్లు చెల్లించటం జరుగుతుందని కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఆర్అండ్‌బి, పంచాయ తీరాజ్, జిహెచ్‌ఎంసి శాఖల ద్వారా 39,595 ఇళ్లమంజూరు జరిగినట్లు, వీటిలో 30,733ఇండ్లు పూర్తి జరిగినట్లు, వీటిలో 29వేల డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కేటాయించటం జరిగిందన్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్‌లో రైతులకు రైతుబంధు 48వేల 072మంది రైతులకు39కోట్ల 92లక్షల రూపాయలు ఆర్థిక సహాయంగ ఇవ్వటం జరుగుతుందన్నారు. రైతభీమా కింద మృతిచెందిన 499మంది రైతులకు 5లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం 24కోట్ల 95లక్షల రూపాయలు వారి కుటుంబసభ్యుల ఖాతాలో జమచేయటం జరిగిందన్నారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,బిసి,సంక్షేమ శాఖల ఆధ్వర్యం లో జిల్లాలో 46సంక్షేమ వసతి గృహాలు పనిచేస్తున్నట్లు కలెక్టర్ గౌతమ్ వివరించారు. జిల్లాలోని అల్వాల్‌లో 12వందల పడకల టిఐఎంఎస్ ఆసుపత్రి నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నట్లు ఆయన వివరించారు. జిల్లాకు కొత్తగ 200పడకల ప్రభుత్వ వైద్యశాల మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖ నిరంతరం పాటు పడుతుందన్నారు. ఈ సారి కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగ నిర్వహించటం జరుగుతుందన్నారు. తెలంగాణలో మేడ్చల్ జిల్లాను ప్రధమ స్థానంలో నిలపటానికి కృషి జరుగుతుందని కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారులకు కలెక్టర్ గౌతమ్ అవార్డులు (ప్రశంసపత్రాలు) అందజేశారు. స్వాతంత్ర్యసమరయోధులను కలెక్టర్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిసిపి పి.నిఖితపంత్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, పలు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మండల ఉత్తమ వ్యవసాయ అధికారికి సిహెచ్ రమేశ్‌కు అవార్డు

**శామీర్‌పేట, జనవరి 26, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల వ్యవసాయ ఉత్తమ అధికారి సిహెచ్ రమేశ్ ఎంపికై జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగ జిల్లా కలెక్టరేట్ వద్ద ఉత్తమ అధికారిగ అవార్డును అందుకున్నారు. శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారిగా సేవలు అందిస్తున్న మండల వ్యవసాయ అధికారి ఉత్తమ అధికారిగ ఎంపిక కావటం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. దీనిలో కలెక్టర్‌తో పాటు డిసిపి నిఖితపంత్,పలువురు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద విద్యార్థులతో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం



శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్ జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగ అవార్డును అందుకున్న దృశ్యం

# ప్రతి పౌరుడు దేశాభివృద్ధికి పాటుపడాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్,జనవరి 26, ప్రభాతవార్త:** ప్రతి పౌరుడు తన హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశాభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ఎందరో త్యాగధ ఎల పోరాట ఫలితంగా భారతదేశం స్వతంత్ర దేశంగా ఏర్పడిందని తెలిపారు. భారత ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అ ఎగుణంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ విపులంగా చర్చించి, సవరణలు చేసి ఆమోదించబడిన భారత రాజ్యాంగాన్ని అమలుపరచుకోవడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగం అవతరించడం జరిగిందన్నారు. భారత ప్రజలు సంపూర్ణ స్వేచ్ఛ ు, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని హక్కుగా పొందుటకు రాజ్యాంగం ద్వారా కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా పాలన, పారదర్శకతతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యక్రమం లో భాగంగా ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను డిసెంబర్ 9 ఉంచి అమలు పరచడం జరుగుతుం దన్నారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 25 లక్షల పై చీలుకు ఉచిత బస్సు టికెట్లతో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ ప్రయాణ సదుపాయాన్ని ఉపయోగించుకున్నారని తెలిపారు. పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ప్రభుత్వం వైద్య సహాయ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచిందని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా జిల్లాలోని 566 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీలలో 57 బృందాల ద్వారా 2,84,275 దరఖాస్తులను స్వీకరించి 1209 మంది సిబ్బందితో ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ తో పాటు రైతు భరోసా పథకం లో భాగంగా 2023-24 రబీ సీజన్ కు 2,95,796 మంది రైతులకు 322.76 కోట్ల రూపాల ు కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 1,68,085 మంది రైతులకు 95.48 కోట్ల రూపాయలను రైతులకు ఖాతాలోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫీకి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నాయని, ప్రణాళిక ప్రకారం ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా పూడూరు ఆదర్శ పాఠశాల, వికారాబాద్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సంఘం లక్ష్మీబాయి, కొత్తగడి రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థి విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలలను జిల్లా ఎస్పీఎన్. కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్‌లతో కలిసి కలెక్టర్ సందర్శించి తిలకించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, బీసీ కమీషన్ సభ్యులు ఎన్.శుభప్రదపటేల్, వికారాబాద్ ఆర్డిఓ విజయకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బైండ్ల విజయకుమార్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఎగురవేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి



పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి



డీపీఆర్‌ఓ కార్యాలయ ఉద్యోగికి ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి





పెన్సింగ్ రాళ్లను జెసిబితో కూల్చివేసిన దృశ్యం

పోలీసులకు ఫిర్యాదు చేసిన పత్రాన్ని చూపిస్తున్న బాధితుడు

## భూమి ఆక్రమణలో దాడి ఇద్దరిపై కేసు నమోదు

**శంషాబాద్ జనవరి26,ప్రభాతవార్త :** భూమిలోకి అక్రమంగా చొరబడి భూ యాజమాని పై దాడి చేసిన సంఘటనలో ఆర్జిఐ పోలీసులు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.ఈ నెల 18న జరిగిన ఈ సంఘటపై బాధితుడు ఫిర్యాదు చేసిన పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో బాధితుడు మెరుగు రమేష్ ముదిరాజ్ సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను ఆశ్రయించాడు బాధితుడు తెలపిన వివరాల ప్రకారం తమ దాయాదులు తన భూమిని అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని తాను అడ్డుపడడంతో మరి కొంతమందిని తీసుకొని వచ్చి తనపై దాడి చేశారని తనను హత్య చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.సిద్ధాంతి బస్తీకి చెందిన తమకు 103 సర్వేనెంబర్‌లో వ్యవసాయ భూమి ఉన్నదని తెలిపారు. మెరుగు సురేష్ ముదిరాజ్ ,కుమార్ ముదిరాజ్,అనే సోదరులు ఈ నెల 18వ తేదిన తమ పొలంలోనికి అక్రమంగా చొరబడి పొలం చుట్టూ వేసిన పెన్సింగ్ రాళ్లను జెసిబితో ధ్వంసం చేశారని తెలిపారు.అడ్డుకోవడానికి ప్రయత్నించిన తనపై విక్షణారహితంగా దాడి చేసి రక్త గాయాలు చేశారని తెలిపారు.వీరితో తన ప్రాణాలకు ముప్పు ఉన్నదని తనకు ప్రాణ రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకున్నారు.

### శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ..

**శామీర్‌పేట, జనవరి 26, ప్రభాతవార్త** శామీర్‌పేట ఉమ్మడి మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగ జరిగాయి. శుక్రవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాల యం వద్ద ఎంపిడిఓ జి.వాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపిపి డి.ఎల్లుబాయి బాబు, వైస్‌ఎంపిపి సుజాతలు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సత్యనారాయణ, ఎంఇఓ ఆఫీస్ వద్ద ఎంఇఓ వసంతకుమారి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎఓ సిహెచ్ రమేశ్, ఇరిగేషన్ ఆఫీస్ వద్ద డిఇ శ్రీనివాస్‌రావు, మహిళా సమాఖ్య వద్ద సునిత, మహిళా బ్యాంకుల వద్ద, పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ నిరంజన్‌రెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ వద్ద ఎస్ఆర్ గోదాదేవి, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు

## ఐఓసీఎల్ డ్రైవర్ యూనియన్‌ల జనరల్ బాడీ సమావేశం

**కొత్తూర్, జనవరి 26, ప్రభాతవార్త :**
ఫిబ్రవరి 16న భారత్ బంద్‌పై ఐఓసీఎల్ డ్రైవన్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. కొత్తూర్ మండలంలోని ఐఒసిఎల్ కంపెనీ వద్ద శుక్రవారం ఐఓసీఎల్ డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వీసా సాయిబాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... దేశంలోని కార్మికులు కర్షకులు ప్రైవేట్ సెక్టార్లలో పనిచేస్తున్నటువంటి కార్మికులు డ్రైవర్లు అన్ని రంగాల్లో పనిచేస్తున్నటువంటి వ్యవసాయ కార్మికులు రైతులు కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టాలని ఫిబ్రవరి 16న భారత్ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. అంతేకాకుండా 44లేబర్ చట్టాలను నాలుగు కోట్లుగా మార్చి కార్మికులకు శాపంగా పెట్టారని నరేంద్రమోడీ సంపన్నులను మరింత సపన్నులుగా తయారు చేస్తూ పేదవారిని మరింత పేదవారిగా మార్చుతున్నారని, ఏమాత్రం ప్రజాసంక్షేమం గాలికి వదిలేసి ఆదాని, అంబానీలకు ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు మోడీ అనుసరిస్తున్నటువంటి విధానాలను ఎండగట్టాలని ఎప్పటికప్పుడు గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు మోడీ చేస్తున్నటువంటి కుట్రలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని ఫిబ్రవరి 16న జరిగే భారత్‌బంద్‌ను అందరూ విజయవంతం చేయాలని కోరారు. అనంతరం యూనియన్ కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జై తెలంగాణ ఐఓసీఎల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులుగా బీసీ సాయి బా జనరల్ సెక్రటరీగా లింగం, ట్రెజరర్‌గా భాస్కర్, ఎన్ఎన్ రాజు, కమిటీ సభ్యులుగా శ్రీను, దశరథ్, ఎర్ర శేఖర్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.మల్లేష్ తదితరులు ఉన్నారు.

## మహనీయుల పోరాటాలు మరువలేనివి

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్**
**- గణతంత్ర వేడుకల అనంతరం మీడియా సమావేశం**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్, తదితరులు

**షాద్‌నగర్, జనవరి 26, (ప్రభాతవార్త) :** తెల్ల దొరల నుంచి విముక్తి పొందేందుకు ఎన్నో పోరాటాలు చేసి తమ ప్రాణాలను సహితం తృణప్రాయంగా త్యాగం చేసిన ఆ మహనీయుల పోరాటాలు మరువ లేనివని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ నియోజకవర్గంలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మువ్వెన్నల జెండాలను ఎగరవేశారు. అదేవిధంగా షాద్‌నగర్ పట్టణంలోని అన్నిప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేటు కార్యాలయాల్లో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మొదటగా అధికార ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో జెండా ఎగరవేసి అనంతరం ప్రభుత్వా కార్యాలయాల్లో నిర్వహించిన జెండా విష్కరణ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు. గణతంత్ర్య వేడుకల అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగ రూపకల్పన జరిగి 75 వసంతాలు పూర్తి అయిన దేశంలో ఇంకా పేదరికం పూర్తిగా నిర్మూలన కాలేదని, నాయకులు ఆ దిశగా పోరాడినప్పుడే పేద వాడి బతుకులు మారుతాయని, మహనీయులు తీసుకువచ్చిన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత వస్తుందని ఆయన అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా మహనీయులు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తదితరులు కలిసి రాజ్యాంగాన్ని రూపొందించారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పూర్తిగా దృష్టి సారించిందని, పేదవారికి సరియైన న్యాయం జరిగే దిశగా కాంగ్రెస్ పనిచేస్తుందని ఆయన అన్నారు.

### ఉద్యమకారులకు ఘన సన్మానం...



ఉద్యమ కారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యేలు

తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమ కాలంలో పోరాటాలు చేసిన ఉద్యమకారులను గణతంత్ర్యయ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సన్మానించారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో తొలితరం ఉద్యమకారులు నాగిళ్ల గోపాల్‌గుప్త, మాజీ ఎమ్మెల్యే బీష్వకిష్టయ్యలను పూలమాల శాలువాలతో సత్కరించి మెమోంటోలను అందజేసి వారి పాదాలకు నమస్కరించి తన విదేయతను చాటుకున్నారు. అదేవిధంగా మలి దశ ఉద్యమంలో సహితం పోరాటాలు చేసిన జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, దిలీప్, బీరప్ప, మేకల వెంకటేష్, బాల్‌రాజ్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యమ కారులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఏ ఒక్కరు కూడా ఉద్యమకారులను పట్టిం చుకోలేదని, ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ తమ పోరాటాలను గురించి నేడు సన్మానం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ప్రతా ప్‌రెడ్డి, బీష్వ కిష్టాయ్యలు, సీనియర్ ఉద్యమకారులు నాగిళ్ల గోపాల్‌గుప్త, ఎంపీపీ ఇద్రీస్, సీనియర్ నాయకులు తాండ్ర కాశీనాథ్‌రెడ్డి, మహ్మమద్ అలీఖాన్, రఘు చెంది తిరుపతిరెడ్డి, జమృత్‌ఖాన్, ఇబ్రహీం, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్యయ, సయ్యద్ ఖదీర్, ముబారక్ పాల్గొన్నారు.

## నేడు ఘట్‌కేసర్‌లో ఆరోగ్య శిబిరాలు

**ఘట్‌కేసర్, జనవరి 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ మైసమ్మగుట్టకాలనీలోని బీసీ హాస్టల్ భవనంలో శనివారం మల్లారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిభిర ం నిర్వహిస్తున్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సూచన మేరకు పేద ప్రజలు నివాసం ఉండే మైసమ్మగుట్ట కాలనీలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.

# ఉత్తమ సేవలకు అవార్డుల ప్రదానం



సైబరాబాద్ సీపీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏఎస్ఐ కృష్ణకుమార్

### పోలీసుల సేవలకు వందనం

**నందిగామ, జనవరి 26, ప్రభాతవార్త** పోలీసు విధి నిర్వహనలో విశిష్టమైన సేవలు అందించినందుకు నందిగామ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇరువురికి అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అవార్డులను ప్రదానం చేశారు. నందిగామలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కృష్ణకుమార్ ఏఆర్ కానిస్టేబుల్ శంకరయ్య అవార్డులు దక్కించుకున్నారు. ఏఎస్ఐ కృష్ణకుమార్ సైబరాబాద్ సిపీ అవినాష్ మహంతి చేతుల మీదుగా సేవా పతకం అందుకోగా ఏఆర్ కానిస్టేబుల్ శంకరయ్య రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

### పరిగి జైల్ సూపరింటెండెంట్‌కు ఉత్తమ సేవా అవార్డు

**పరిగి, జనవరి 26 ప్రభాతవార్త** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ జైళ్ల శాఖలో విధి నిర్వహణలో బాధ్యతా యుతంగా విధులు నిర్వహిస్తూ అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను పరిగి సబ్‌జైలు సూపరింటెండెంట్ ఎం రాజ్‌కుమార్ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ జైలు శాఖ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల కార్యక్రమంలో జౌళ్ల శాఖ డిజిపి డా.సౌమ్య మిశ్రా చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కా రం అందుకున్నారు. ఈ పురస్కారాలు అందుకున్న పరిగి జైల్ సూపరింటెండెంట్ రాజకుమార్‌ను జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డిఐజి శ్రీనివాస్ మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిఎస్‌పి రాంచంద్రం అభినందించారు.

### ఇగ్నైట్ ఫెస్ట్‌లో రాష్ట్ర స్థాయిలో విద్యార్థి ప్రతిభ




రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థి హరిచంద్‌కు నగదు పురస్కారం, ప్రశాంస పత్రాన్ని అందిస్తున్న గురుకులాల విద్యాలయాల సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్

**కొడంగల్ రూరల్, జనవరి 26 (ప్రభాత వార్త):** ఈ నెల 8, 9 తేదిల్లో ఖమ్మం జిల్లా భద్రచలంలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఇగ్నైట్ ఫెస్ట్‌లో మండలంలోని పాత కొడంగల్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి పి.హరిచంద్ ప్రతిభ కనబర్చాడు. ఇగ్నైట్ ఫెస్ట్‌లో భాగంగా 28 అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థి పి.హరిచంద్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడని ప్రిన్సిపాల్ బల్‌రాం తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో గురుకులాల విద్యాలయాల సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, డి.శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా రూ.5వేలు నగదు పురస్కారం, ప్రశాంస పత్రాన్ని విద్యార్థికి అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపాల్ బల్‌రాం, ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ చేతుల మీదుగా అవార్డు అందుకుటున్న ఏఆర్ కానిస్టేబుల్ శంకరయ్య



జౌళ్ల శాఖ డిజిపి సౌమ్యమిశ్రా చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న రాజకుమార్

### ఉపాధ్యాయుడు జక్కని బందయ్యకు డాక్టరేట్



బందయ్యకు డాక్టరేట్ ప్రదానం దృశ్యం

**షాబాద్, జనవరి 26, ప్రభాత వార్త :** హోలీ స్పిరిట్ క్రిస్టియన్ యూనివర్సిటీలో జక్కని బందయ్య భారతీయ విద్యావ్యవస్థ, సమాజంపై కులం యొక్క ప్రభావం, అంబేద్కర్ కలలుగన్న కులరహిత సమాజాన్ని నిర్మించడంలో సాధ్య, అసాధ్యాలు అనే అంశంపైన గత రెండు సంవత్సరాలుగా ఉపకులపతి బిషప్ ఆనంద్‌కుమార్ పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించిన సందర్భంగా హోలీ స్పిరిట్ క్రిస్టియన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సికింద్రాబాద్‌లో నిర్వహించిన 2024 సౌత్ ఇండియా కాన్వకేషన్ ప్రోగ్రాంలో భాగంగా డాక్టర్ ఆఫ్ ఎడ్యుకే షన్ విభాగంలో జక్కని బందయ్య డాక్టరేట్ ప్రదానం చేశారు. అతను ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందానగర్, మొయినాబాద్ మండలంలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఈసందర్భంగా డాక్టర్ జక్కని బంధయ్య మా ట్లాడుతూ.... తనకు డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉందని, తాను ఒక పేద కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివి డాక్టరేట్ పొందడడానికి మా అమ్మే ప్రేరణ, ప్రధాన కారణమన్నారు. ఈ సంతోషకరమైన సమయంలో అమ్మ లేకపోవడం బాధాకరమని, తనలాంటి అమ్మ ఎవరికి ఉన్నా ఎన్నో విజయాలు సాధించవచ్చున్నారు.



ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

## మహానుభావుల త్యాగఫలమే నేటి గణతంత్ర్య దినోత్సవం

**ప్రతి ఒక్కరు చదువుకుంటేనే దేశాభివృద్ధి**
**సామూహిక గణతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి**

**తాండూరు, జనవరి 26, ప్రభాతవార్త :** మహానుభావుల త్యాగఫలితంగానే గణతంత్ర్య దినోత్సవాన్ని ఇంత ఘనంగా జరుపుకొంటున్నామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సామూహిక గణతంత్ర్య వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు ఆర్డీఓ జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులచే గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, అబ్దుల్ రావూఫ్, రవిగౌడ్, పట్లోళ్ల నర్సింలు, పట్లోళ్ల బాల్‌రెడ్డి, టీజేఎస్ కన్వీనర్ సోమశేఖర్, కౌన్సిలర్లు పట్లోళ్ల రత్నమాల, నీరజా, ప్రభాకర్‌గౌడ్, మండల విద్యాధికారి వెంకటయ్య తదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని వివిద పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆయా పాఠశాలల నుంచి విద్యార్థులు పట్టణంలోని ప్రధాన వీదుల గుండా ర్యాలీ నిర్వహిస్తు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంకు చేరుకున్నారు. ఈ వేదికగా పట్టణంలోని వివిద పాఠశాలల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహానుభావుల త్యాగఫలమే నేడు గణతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని, రాజ్యాగాన్ని రూపొందించిన మహనీయుల ఆశయాలను నిజం చేయాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మన దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాద్యత అందరిపై ఉందని, ప్రస్తుత తరుణంలో విద్య అందరికి అవసరమని, విద్యతోనే కుటుంబం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విద్యార్థులు ముందుకు సాగుతేనే రాష్ట్ర ప్రగతి నిలబడుతుందని అన్నారు. విద్యాభివృద్ధికి తనవంతు సహాకారం అందజేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహాకారంతో తాండూరు ప్రాంతాన్ని ఆదర్శంచంగా తీర్చిదిద్దుతామని అన్నారు. కార్యాక్రమంలో భాగంగా వివిద కార్యక్రమాలు, పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, పాఠశాలలకు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అభినందించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిద రాజకీయ పార్టీల నేతలు, వివిద పాఠశాలల ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

## ఎఐపిఐఎఫ్ జాతీయజెండావిష్కరణ

**ఘట్‌కేసర్, జనవరి 26, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ 11వ వార్డులో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఆల్‌ఇండియా పయామి ఇన్సానియత్ (ఎఐపిఐఎఫ్) ఈస్ట్‌జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, నాయకులు అబ్దుల్‌ఖయ్యూమ్, వెంకటేశ్వర పంతులు, శ్రీనివాస్‌గౌడ్, హరిమోహన్, ఎఐపిఐఎఫ్ సభ్యులు అబ్దుల్‌అజీమ్, మహ్మద్ రఫీయుద్దిన్, మహ మ్మద్ ఘస్యుద్దీన్, అబ్దుల్‌సమీ, మాసూంబాబా, అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ అందజేత

**కొడంగల్, జనవరి 26ప్రభాతవార్త** విద్యార్థుల విద్యాబివృద్ధికి ఉపయోగపడే కంప్యూటర్‌ను అవసర్ అనే స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్బంగా శుక్రవారం స్దానిక బాలికల ప్రాధమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి రామ్‌రెడ్డి చేతులమీదుగా పాఠశాల ప్రధానోపాద్యాయులు రాములుకు కంప్యూటర్‌ను అందించారు. అలాగే పాఠశాలలో విద్యార్దులు నిర్వహించిన సాంస్రృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్బంగా పాఠశాల ఉపాద్యాయులు అబ్దుల్‌హక్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడల్లో గెలుపొందిన విద్యార్దులకు బహుమతులు అందజేత

మండల పరిధిలోని రావులపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్దులకు గ్రామ సర్పంచ్ రమేష్‌రెడ్డి బహుమతులు అందజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గత మూడు రోజుల నుంచి పాఠశాల పీఈటీ శ్రీనివాస్ అద్వర్యంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షాట్‌పుట్, రన్నింగ్, వ్యాసరచన, రంగోలి తదితర పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్దులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాల ప్రధానోపాద్యాయురాలు శ్యామలమ్మ అద్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్పంచ్ రమేష్‌రెడ్డి, పాఠశాల ఎస్ఎంసీ చేర్మేన్ అశోక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, చెన్నబస్వారెడ్డి తదితరులు హజరైయ్యారు. అంతకుముందు గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు అనంతలక్ష్మీ, ఎం.వెంకటేషం, ముత్యప్ప, అశోక్, గీత నరేందర్, శ్రీవాణీ, అంజునాయక్, శుక్లాదేవి, శ్రీనివాస్, బ్రమరాంభ, శంకర్, దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎన్ఆర్‌జిఐలో గౌతమబుద్ధ విగ్రహావిష్కరణ



చౌదరిగూడ ఎన్ఎన్ఆర్‌లో బుద్ధవిగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న యోగాటీచర్ ఈశ్వర్‌రెడ్డి, చైర్మన్ నర్సింహ్మారెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి సమీకృత విద్యాసంస్థలో శుక్రవారం గౌతమబుద్దుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గౌతమబుద్దున్ని విగ్రహాన్ని అంతర్జా తీయ యోగా టీచర్, హోమియో వైద్యులు ఈశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కళాశాల చైర్మన్ నల్ల నర్సింహ్మారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వారు గౌతముని విగ్రహాన్ని ప్రారంభించారు. బుద్దుని బోధనలు అందరూ తప్పకుండా ఆచరించాలని గౌతముని పుస్తకాలను చదవాలని వారు సూచించారు. కళాశాల డైరక్టర్ డాక్టర్ సివి.క్రిష్ణారెడ్డి, గవర్నింగ్‌బాడి సభ్యులు, డీన్లు, విభాగాధిపతులు, టిపిఓ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నరేశ్‌గౌడ్‌కు పితృవియోగం..ఎమ్మెల్యే సంతాపం

**ఘట్‌కేసర్, జనవరి 26, ప్రభాతవార్త:** కీసరగుట్ట ట్రస్ట్‌బోర్డు మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్‌కు శుక్రవారం పితృవియోగం కలిగింది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో నరేశ్‌గౌడ్ తండ్రి మెరుగు బాల్‌రాజ్‌గౌడ్ పక్షవాతంతో బాధపడుతూ ఆరోగ్యం క్షిణించి మృతిచెందాడు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు చేరుకొని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేరుకొని బాల్‌రాజ్ భౌతికకాయంపై పుష్పమాల వేసి శ్రద్దాంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. మున్సిపల్ వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు అంజనేయులు, మాజీ ఎంపిటిసి నర్సింగ్‌రావు, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి హరిశంకర్ తదితరులు సంతాపం వ్యక్త పరిచారు.



సిఐ సంతోష్‌ను సన్మానిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

## ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సిఐ కృషిచేయాలి

**మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి**

**పెద్దేముల్, జనవరి 26, ప్రభాతవార్త:** ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తాండూరు పట్టణ సిఐ సంతోష్ కృషిచేయాలని మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. ఇటివల తాండూరు పట్టణ సిఐగా సంతోష్ పదవి బాధ్యతలు స్వీకరించడంతో శుక్రవారం పెద్దేముల్ మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి గణతంత్ర దినోత్సవ శుబాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న పోలీసుల సేవలు మరువలేనివని అన్నారు. పోలీసులకు తమవంతు సహకారం అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ జితేందర్‌రెడ్డి, ఏబ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు లొంక నర్సిములు, మాజీ యంపిటిసి సారా విద్యా సాగర్, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు సన్మానించిలో వారిలో ఉన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా....

**షాబాద్, జనవరి 26, ప్రభాతవార్త :**
75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా షాబాద్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా పార్టీల కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, పోలీస్‌స్టేషన్, ఆసుపత్రులు, బ్యాంకులు, యువజన సంఘాల భవనలపై మువ్వన్నెల జెండా శుక్రవారం రెపరెపలాడింది. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్‌లో ఇన్స్‌స్పెక్టర్, సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్, సర్దార్‌నగర్ మార్కెట్ యార్డులో చైర్మెన్, పీఆర్ఆర్ స్టేడియంలో, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో, పశువైద్యాశాలలో, షాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుబ్రమణ్యేశ్వరీ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, యువజన సంఘాల్లో సభ్యులు జాతీయ జెండాను ఎగురవేశారు.

## తరగతులు ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ కేంద్రంలో ఈ నెల 28 నుండి మొదటి సంవత్సరం, మొదటి సెమిస్టార్ తరగతులు ప్రారంభమవు తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ప్రభు, కోఆర్డినేటర్ డాక్టర్ నాగోజి తెలిపారు. ఉదయం 9:00గంటల నుండి కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. అదే విదంగా 2023-24 విద్య సంవత్సరానికి మొదటి, రెండవ, మూడవ సంవత్సరాలకు ప్రవేశాలు ఈ నెల 31వరకు పొడగించినట్లు వివరించారు. పూర్తి వివరాలకు నేరుగా కళాశాలలో గాని 7382929772 కు సంప్రదించాలని తెలిపారు.

## రోడ్డు భద్రత నింబంధనలు పాటించండి

**-ఇబ్రహీంపట్నం ఎస్ఐ మారయ్య,నాగరాజు**

ఇబ్రహీంపట్నం, జనవరి 26, ప్రభాతవార్త: రోడ్డు భద్రత నియమనిబంధనలు పాటించి వాహనాలు నడపాలని ఇబ్రహీంపట్నం ఎస్ఐ మారయ్య, నాగరాజు వాహనదారులకు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్టపై హెల్మెట్ ధరించకుండ వాహనం నడుపువున్న వారికి శుక్రవారం అవగాహన కల్పించి వాహనదారులతో ప్రతిజ్ఞ చెయించారు. ఈ సందర్భంగా వారు వాహనదారులనుద్దేశించి మాట్లాడుతూ.. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపటం, అతివేగం వల్ల అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయని దీంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు, మరెందరో గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమనిబంధనలు పాటిస్తూ తమ కుటుంబ సభ్యుల క్షేమాన్ని కూడ తలచుకుంటూ వాహనాలను నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనచోదకులు తప్పని సారిగా హెల్మెట్ దరించి, ట్రాఫిక్ నిబంధనల మేరకు వాహనాలు నడపాలని లేదంటె చట్టపరమైన చర్యలకు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ పతాకాలను ఆవిష్కరించిన ప్రముఖులు

**ఇబ్రహీంపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం కోర్టు ప్రాంగణంలో 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి, అడిష్నల్ జూనియర్ న్యాయమూర్తి హిమభిందు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్, ప్రదాన కార్యదర్శి మురళి తదితరులు.

### తహసీల్ధార్ కార్యాలయం ప్రాంగణంలో..

**ఇబ్రహీంపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం తహసీల్ధార్ కార్యాలయం ప్రాంగణంలో 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్ధార్ అన్వర్, నయాబ్ తహసీల్ధార్ శ్రీనివాస్, ఎంపిపి కృపేష్, జెడ్పిటిసి మహిపాల్, వైస్ ఎంపిపి ప్రతాప్ రెడ్డి, ఆర్ఐ కృష్ణ, పుష్పలత తదితరులున్నారు.

## ఐసిఎఫ్ పాఠశాలలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

**ఇబ్రహీంపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:** మంచాల మండల ఆంబోతాండ ఐసిఎఫ్ పాఠశాలలో నేడు మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రాజెక్ట్ మేనేజర్ మహ్మద్ అలి, ప్రిన్సిపల్ నల్ల శ్రీనివాసులు తెలిపారు. ముందుగా 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినినిర్మాత, దర్శకులు, సంపాదకులు డాక్టర్ ప్రబాకర్ జైనీ హజరయార్యరు. కాగా నేడు శనివారం సహయాత ట్రస్టు ఆధ్వర్యంలో, చాలెంజర్ ఐసిఎఫ్ పాఠశాల సౌజన్యంతో మెగా వైద్య శిభిరాన్ని ఇనాల్డో-యూఎస్ ఆసుపత్రి అమెరికా వైద్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాఠశాల పరిసర గ్రామల్లోని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొవాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జి అంబోత్ శ్రీనివాస్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఆంబోత్‌తాండ సర్పంచ్ రఘునాయక్, సీనియర్ అడ్వకేట్, మొటివేటర్ కొర్ర శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లోని శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవాలయం (మైసమ్మ అమ్మవారి ప్రాంగణం)

## రేపు ఘట్‌కేసర్‌లో శ్రీఘట్టుమైసమ్మ జాతర..ఏర్పాట్లుపూర్తి

### ప్రముఖుల రాక..గట్టి బందోబస్తు

**ఘట్‌కేసర్, జనవరి 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ప్రజలు తమ ఇంటి ఇలవేల్పుగా కొలిచే శ్రీగట్టుమైసమ్మ జాతర ఆదివారం జరుగనుంది. అమ్మవారి పండుగను ఘనంగా జరిపించేందుకు దేవాదాయ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే ఆదివారం ఇక్కడ జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుండగా ఈసారి రెండో వారం జరుగుతుంది. ప్రజలు ఉదయమే గుట్ట పరిసర ప్రాంతాలలో గుడారాలు వేసుకొని బోనాలు సమర్పించి పండుగ జరుపుకుంటారు. అమ్మవారికి డప్పుశబ్దాలు, పోతరాజుల నృత్యాల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. ఆదివారం ఆలయ ముందు వేసిన ప్రత్యేక స్థలంలో మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారి రంగం కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీగట్టుమైసమ్మ, శ్రీమహాంకాళీ, శ్రీకరకాళమ్మ వార్లకు అలంకరణ, అభిషేకం, బోనాల ఉత్సవం జరుగునుంది. దేవస్థానం ఈఓ భాగ్యలక్ష్మి, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కమీషనర్ సాబేర్‌ఆలీ, స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులుల ఆధ్వర్యంలో జాతరకు తగిన ఏర్పాట్లను చేశారు. జాతరకు హైదరాబాద్, నల్లగొండ, యాదాద్రిభువనగిరి, సిద్దిపేట్, మెదక్, రంగారెడ్డిజిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరానుండటంతో అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నారు. దేవస్థానం ట్రస్టుబోర్డు పదవీకాలం ముగియడంతో దేవాదాయశాఖ అధికారులే జారతను నిర్వహిస్తున్నారు. జాతరకు పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. ఆలయ మెట్ల దారిని, ప్రవేశద్వారాలను రంగులు వేసి తోరణాలు, పూలతో ముస్తాబుచేశారు. బైపాస్‌రహదారి ప్రక్కనున్న నిషిజ వెంచర్ ఆవరణలో వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించారు. కొండపైన గట్టుమైసమ్మ అమ్మవారి ప్రాంగణాన్ని రంగులు వేసి విద్యుత్‌దీపాలతో అలంకరించారు. భక్తులు ఇబ్బంది లేకుండా అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా క్యూలైనులో రెండువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. కొబ్బరికాయ, బోనం, కోళ్లు, మేకలను అమ్మవారికి సమర్పించే భక్తులకు టికెట్లు నిర్ణీత ధరలతో టికెట్లు ఇవ్వనున్నారు. మున్సిపల్ సిబ్బంది ద్వారా ట్యాంకుల్లో మంచినీరు, పారిశుద్య పనులు చేసి, వీధిదీపాలు ఏర్పాటు చేశారు. జాతరలో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. రెండువైపులా సర్వీస్‌రోడ్డు, శివారెడ్డిగూడ మారుతీనగర్, ఎదులాబాద్ రోడ్డు అంబేడ్కర్‌నగర్ ఎరుమల్లెవాగు మీదుగా భక్తులు దేవాలయానికి చేరుకోవడానికి రోడ్డును మట్టి పోసి సిద్దం చేశారు. జాతర సజావుగా ముగిసేలా ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు సహరించాలని ఈఓ భాగ్యలక్ష్మి కోరారు. గుట్ట పరిసరాల్లో శనివారమే పెద్దసంఖ్యలో టెంట్లు వేసుకొని పట్టణ ప్రజలు స్థలాలు స్వాధీనపరచుకుంటున్నారు. జాతర సందర్భంగా పలు చోట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు కటౌట్లు ఏర్పాటు చేశారు. జాతరలో తినుబండారాలు, పిల్లల ఆట వస్తువుల దుకాణాలు పెద్ద సంఖ్యలో వెలిస్తున్నాయి. కాగా జాతరలో పోకిరీల బెడద లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

**జాతరకు భారీ పోలీసు బందోబస్తు...**

జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మల్కాజిగిరి ఏసిపి పర్యవేక్షణలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు ప్రముఖులు ఆదివారం మధ్యాహ్నం దేవాలయానికి రానుండటంతో తగిన బందోబస్తు కల్పిస్తున్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు కుశాయిగూడ ట్రాఫిక్ విభాగం పోలీసులు అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. గుట్ట పరిసరాల్లో పలు చోట్ల సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసి జాతరను పర్యవేక్షిస్తున్నారు. బందోబస్తుకు రాచకొండ మల్కాజ్‌గిరి సబ్‌డివిజన్‌లోని పలువురు ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, వంద మంది పోలీసు సిబ్బందితో పాటు షీటీమ్స్‌ప్రత్యేక బృందాలను వినియోగిస్తున్నారు.



క్యాంపు కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే



జెండాను ఎగరవేసిన ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి



జాతీయజెండా ఎగురవేస్తున్న కమీషనర్ సాబేర్‌ఆలీ, పాల్గొన్న చైర్‌పర్సన్ పావనియాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి



ఘట్‌కేసర్ మండల కార్యాలయం వద్ద జెండావిష్కరించిన ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**తాండూరు, జనవరి 26, ప్రభాతవార్త :** 75వ గణతంత్ర దినోత్సవాన్ని తాండూరులో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వాడవాడలా మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. పట్టణ వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ఉదయం పట్టణంలోని స్థానిక గాంధీచౌక్ ప్రాంతంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సామూహిక వేడుకల్లో ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆర్డీఓ శ్రీనివాస్‌రావు జాతీయ జెండాను ఎగురవేసి పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్బంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపరిచాయి. పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించి శ్రీరాముని సన్నివేశం అతిథులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, అబ్దుల్ రావూఫ్, రవిగౌడ్, పట్లోళ్ల నర్సింలు, పట్లోళ్ల బాల్‌రెడ్డి, టీజేఎస్ కన్వీనర్ సోమశేఖర్, కౌన్సిలర్లు పట్లోళ్ల రత్నమాల, నీరజా, ప్రభాకర్‌గౌడ్, వివిద పార్టీల నాయకులు, వివిద పాఠశాలల ఉపాధ్యాయులు, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల వద్ద..**

పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాండూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, తాండూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ తారాసింగ్, డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి శేఖర్‌గౌడ్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ సంతోష్‌కుమార్, జిల్లా ఆస్పత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల ఆధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాంటికొండ స్వప్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూర్‌లో..**

**కొత్తూర్, జనవరి 26, ప్రభాతవార్త :** వాడవాడలో ఘనంగా గణతంత్ర్య వేడుకలు కొత్తూర్ పురపాలికతో పాటు కొత్తూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్తూర్ పురపాలికలో మున్సిపల్ భవనంలో చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ జెండా ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో కార్యాలయంలో తహసీల్దార్ జానకి, కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి జెండాను ఎగరేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవి, ఎంపీటీసీ ప్రసన్ననాగరాజుచారి, దేశాల అంజమ్మ, ఉపసర్పంచ్ పిన్నింటి హరిత, మాజీజడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, బ్యాగరి యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బండి కృష్ణ, రాఘవేందర్‌యాదవ్, జె.శివకుమార్ ఉన్నారు.

**ఘట్‌కేసర్‌లో..**

**ఘట్‌కేసర్, జనవరి 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వకార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాల ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామపంచాయతీల కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచులు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, వార్డు కార్యాలయాల వద్ద మున్సిపల్ కౌన్సిలర్లు, కుల, యువజన సంఘాల వద్ద, ప్రధాన కూడళ్ల వద్ద నాయకులు జాతిపిత మహత్మా గాంధీ, అంబేద్కర్‌ల చిత్రపటాలకు పూలమాళలు వేసి నివాళులు అర్పించి జెండావిష్కరణ గావించారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంపై ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, తహసీల్ కార్యాలయంపై నాయబ్ తహశీల్దార్ సందీప్‌కుమార్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి, రైతు సేవా సహకార సంఘం వద్ద చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఘట్‌కేసర్ పురపాలక సంఘం వద్ద కమీషనర్ సాబేర్‌ఆలీ, స్నేహమహిళా సొసైటీపై అధ్యక్షురాలు సుమతీ, కమ్యూనిటి ఆసుపత్రి ఆవరణలో సూపరింటెండెంట్ వి.కోట్యా నాయక్, పశువైద్యశాల వద్ద పశువైద్యాధికారిణి పద్మిని, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఎస్‌ఆర్‌ఓ జగన్మోహన్ రాజు, గ్రంధాలయ ఆవరణలో గ్రంధపా లకురాలు విజయలక్ష్మి, ఎదులాబాద్ రైతువేదిక ఆవరణలో ఏఈఓ జగదీష్, ఘట్‌కేసర్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె.పాపిరెడ్డి, బాలికల ఉన్నత పాఠశాలలో జిహెచ్‌ఎం జి.విజయ, ఎదులాబాద్ జడ్పీహెచ్‌ఎస్‌లో జిహెచ్‌ఎం కృష్ణకుమారీ, ఘట్‌కేసర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, బిజెపి కార్యాలయం వద్ద, కొండాపూర్ యోగ చైతన్య సదనం వద్ద మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల వి.హనుమాన్, వాసవీ టవర్స్ కాంగ్రెస్ జెండా వద్ద మున్సిపల్ అధ్యక్షులు ఎం.ముత్యాలు యాదవ్, ప్రెస్‌క్లబ్ ఆవరణలో అధ్యక్షులు లింగాల భూపాల్‌లు జాతీయజెండాను ఎగురవేశారు. చౌదరిగూడలలో సర్పంచ్ బైరు రమాదేవి, ఘణాపూర్‌లో సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, ఎదులాబాద్‌లో సర్పంచ్ కాలేరు సురేశ్, మర్రిపల్లిగూడలో సర్పంచ్ చిలుగూరి మంగమ్మ, వెంకటాపూర్‌లో సర్పంచ్ నిరుడి గీత, ఘట్‌కేసర్ రెడ్డి సంఘంపై అధ్యక్షులు కె.జనార్ధన్‌రెడ్డిలు జాతీయజెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, ఎంపిడిఓ వై.అరుణ, వైస్ ఎంపిపి కె.జంగమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.పావని జంగయ్య యాదవ్, వైస్‌చైర్మన్ పి.మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కె.అంజిరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసిలు సభ్యులు గట్టగల్ల రవి, పులకంటి భాస్కర్‌రెడ్డి, కొమ్మిడి శోభారాణి, కందుల సరళ, బొడ్డు వినోద, నిరుడి రామారావు, కోఆప్షన్ సభ్యులు ఎండి.ఎక్బాల్, ఎంపిఓ నందకిషోర్, ఏఇ వెంకట్‌రెడ్డి, ఎస్‌ఐలు అశోక్, రామునాయక్, మాజీ ఎంపిటీసీలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, కందుల కుమార్, మంకం రవి, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, గ్రామకార్యదర్శులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సొసైటీ డైరెక్టర్లు, వార్డుసభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**కొందుర్గులో..**

**కొందుర్గు, జనవరి 26, (ప్రభాతవార్త) :** 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల నరపజలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ఉదయం మండల వ్యాప్తంగా గణతంత్ర్య దినోతనసవ వేడుకలను వాడ వాడల స్వాతంత్ర్య సమరయోధుల పేర్లను స్మరిస్తూ వారికి జేజేలు పలుకుతూ ప్రభాతబేరిని విదానయర్థులు, యువకులు నిర్వహించారు. అనంతరం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, యువజన సంఘాల వద్ద మువ్వెన్నెల జెండాలను ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయంపై డీప్యూటీ తహసీల్దార్ కృష్ణ, మండల పరిషత్ ఎంపీపీ పోతురాజు జంగయ్య, పోలీస్ స్టేషన్‌పై ఎస్సై కృష్ణయ్య, గ్రామ పంచాయతీ ముందు సర్పంచి కావలి ఆదిలక్ష్మియాదయ్య, ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయురాలు పుష్ప, సింగిల్ విండో పై చైర్మన్ సి.దామోదర్‌రెడ్డి, ఆసుప్రతి ముందు డాక్టర్ అమృత్ కాస్తూరిభా పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ సకేనానిస్సీలు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఇంకా మండలంలోని అన్నిగ్రామాల్లో పంచాయతీ భవనాలపై సర్పంచులు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, ఎంపీటీసీలు ఇస్తారమ్మ, మంజులతో పాటు వివిధ పార్టీల నాయకులు సుందర్, రామస్వామి, మంగులాల్, వెంకటేశ్వర్‌రెడ్డి, రామకృష్ణ, బోరిగ నరేందర్, జీ.బీ. కృష్ణ, బి.యాదయ్య, రాములుగౌడ్, టి.గోపాల్, మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

**కుల్కచర్లలో..**

**కుల్కచర్ల; జనవరి 26 ;ప్రభాతవార్త;** 75వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా కుల్కచర్ల మండలంలోని ప్రతి గ్రామంలో జెండా పండుగ నిర్వహించారు. కుల్కచర్ల మండలకేంద్రంలోని గ్రామ పంచాయతి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ తదితర కార్యాలయాల్లో ఆ యా శాఖల అదికారులు మండల పరిదిలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో ప్రదానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి, ఎంపిపి సత్యమ్మ,పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు కరనం ప్రహ్లాద్‌రావు,డిసిసి ఉపాద్యక్షుడు బొలుసని భీంరెడ్డి,మాజి సర్పంచ్ జోగు వెంకటయ్య పాల్గొన్నారు.

**విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే దేశభక్తిని పెంపొందించుకోవాలి**

**తాండూరు, జనవరి 26, ప్రభాతవార్త :** విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే దేశభక్తిని పెంపొందించుకోవాలని ఆర్బీఎల్ ఎండి బుయ్యని సరళ అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని శ్రీసాయిమేధా విద్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆర్బీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం పాటశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిద పోటీలలో ప్రతిభకనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాటశాల కరస్పాడెంట్ పెరిమళ్ల వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కొడంగల్‌లో..**

**కొడంగల్, జనవరి26ప్రభాతవార్త**

75వ ఘనత ంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొడంగల్‌తో పాటు మండల పరధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొడంగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలతో పాటు పాఠశాలలు, కళాశాలలు, వాణిజ్యబ్యాంకులపై మువ్వన్నెల జెంఢాలు రెపరెపలాడాయి. అంతకుముందు వివిధ పాఠశాలల విద్యా ర్థులు పట్టణంలోని ప్రభాతభేరి నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంపై మున్సిపల్ చైర్‌పర్సన్ జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంపిడి పాండు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై భరత్‌రెడ్డి, ఎంఈవో కార్యాలయంపై ఎంఈవో రాంరెడ్డి, పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, మున్సీఫ్‌కోర్టు ముందు న్యాయమూర్తి శ్రీరామ్, వ్యవసాయ శాఖ కార్యలయంపై ఏడిఎ శంకర్, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌లతో పాటు ఆయా కార్యాలయాల ముందు ఆయా శాఖల అధికారులు జాతీయజెంఢాలను ఎగురవేశారు. అలాగే కొడంగల్ పట్టణంలోని సీఎం రేవంత్‌రెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్ జాతీయజెంఢాను ఎగురవేశారు. ఈ సందర్బంగా ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాల, సీపీఎస్ పాఠశాల, నవీన ఆదర్శ ప్లేహైస్కూల్, ప్రావిడెన్స్ పాఠశాల, ఆదర్శ విద్యామందిర్, క్రిష్ణవేణీ పాఠశాలల్లో విద్యార్దులు పలు విన్యాసాలతో అలరించారు. అనంతరం ఇటవలే నిర్వహించిన ఆటపోటీల్లో గెలుపొందిన విద్యార్దులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, కొడంగల్ నయ్యూం, దాము, సోమశేఖర్‌లతో పాటు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుండగా మండల పరిధిలోని రావుపల్లి, అన్నారం, పర్సా పూర్, హస్నాబాద్, అంగడిరైచూర్, చిట్లపల్లి తదితర గ్రామాల్లో ఘనత ంత్ర దినోత్స వేడుకల్లో భాగంగా ఆయా గ్రామాపంచాయతీల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు రమేష్‌రెడ్డి, టీ.అనిత, సయ్యద్ అంజద్, పకీరప్ప, వెంకట్‌రెడ్డి, గోవిందు జాతీయజెంఢాలను ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు.

## పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**పెద్దేముల్, జనవరి 26, ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివని సర్పంచ్ పాండు నాయక్ అన్నారు. సర్పంచ్‌ల పదవి కాలం ముగుస్తుండటంతో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెద్దేముల్ మండలం మారెపల్లితాండాలో ప్రధానోపాధ్యాయులు నవీన్, ఉపాధ్యాయులు రమేష్, అంగన్‌వాడి టీచర్ అర్తిబా యి, ఆయా లక్ష్మిబాయి, విఓ కమిలిబాయి, పారిశుద్ధ కార్మికులు హన్మ్యానాయక్, అంబునాయక్, రూప్‌సింగ్ తదితరుల సేవలను గుర్తించిన పాండు నాయక్ వారిని ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధి కోసం విశిష్ట సేవలు అందించిన సర్పంచ్ పాండు నాయక్‌ను యువనాయకులు ప్రేమ్‌కుమార్, సంతోష్, చందర్, హేమ్లానాయక్, మూడవత్ వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు ఘనంగా సన్మానించారు.



సర్పంచ్ పాండునాయక్‌ను సన్మానిస్తున్న యువకులు



కొందుర్గు తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు.





సామూహిక జెండా కార్యక్రమంలో విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరిస్తున్న ఆర్డీఓ





విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఆర్బీఎల్ ఎండి



కొడంగల్ తహశీల్దార్ కార్యాలయం ముందు వేడుకల్లో పాల్గొన్న నాయకులు

## మహానీయులను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతం ఆలపిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, తదిరులు

**చేవెళ్ల, జనవరి 26 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఆయా శాఖలకు చెందిన అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు 75వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని జాతీయ జెండాను ఆయా కార్యాలయాల్లో ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ...అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆశయాలను నెరవేర్చలన్నారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటు పడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా చేవెళ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పాలకవర్గంతో గ్రామ పంచాయతీల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతం పాడి వినిపించారు. అనంతరం ఆయా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పిటిసి మర్పల్లి మాలతీ కృష్ణారెడ్డి, ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ కృష్ణ, సీఐ లక్ష్మారెడ్డి, ఆయా శాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాటలు కాదు.. కాంగ్రెస్‌ది చేతల ప్రభుత్వం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, జనవరి26, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ మాదిరి మాటలకే పరిమితం కాకుండా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పాలన కొనసాగించడం కాంగ్రేస్ ప్రభుత్వ సిద్ధాంతమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల స్కీం పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని, ఇప్పటికే రెండు పథకాలను ప్రవేశపెట్టి వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కుతుం దని ఆయన కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వ తోడ్పాటుతో అభివృద్దిపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాలకు ధీటుగా పల్లెలను తీర్చిదిద్దుతామని కాంగ్రేస్ పార్టీ కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని ప్రణాళికబద్దంగా అన్ని విధాలా తీర్చిదిద్దుతామని, అందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నట్లు ఆయన వివరించారు. దేశానికీ పల్లెలు పట్టుకొమ్మలాంటివని, గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని ఆయన వివరించారు. పంచాయతీల స్వయంపాలనలో ప్రజావసరాలు తీరుతాయని, కాంగ్రేస్ ప్రభుత్వం గ్రామాలాభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ. 20లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని గ్రామ సర్పంచ్ మంజుల యాదయ్య, ఎంపీపీ అనితవిజయ్, వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మంజుల యాదయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చింతలపల్లి గ్రామాభివృద్దిపై ప్రసంగించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలాభివృద్దికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈమేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చింతలపల్లి గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కొప్పుయాదయ్య, పుష్పలత, శోభ, యాదయ్య, సుమిత్ర, నారాయణమ్మ, కోఆప్షన్‌మెంబర్ శోభ, ప్రతాప్‌రెడ్డి, సెక్రటరీ శివకుమార్, గ్రామస్థులు కొప్పు సాయిలు, బాల్‌రెడ్డి, కృష్ణయ్య, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.



చింతలపల్లి గ్రామంలో నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అంబేద్కర్ కళాభవన్ శంఖుస్థాపన....**

చింతలపల్లి గ్రామంలో డా.బీఆర్.అంబేద్కర్ కళాభవన్ నిర్మాణానికి స్థానిక ఎంపీపీ పోతుగంటి రాములు రూ. 5లక్షల నిధులు మంజూరు చేశారని సర్పంచ్ మంజుల యాదయ్య తెలిపారు. గణతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని కళాభవన్ నిర్మాణానికి ఎంపీపీ అనితవిజయ్, వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డిలతో కలిసిశంఖుస్థాపన చేసినట్లు ఆమె వివరించారు. కళాభవన్ నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎంపీకి సర్పంచ్ మంజుల యాదయ్య ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## శివాజీ యూత్ అధ్యక్షులుగా మొద్దు యాదగిరి

**కొందుర్గు, జనవరి 26, (ప్రభాతవార్త) :** కొందుర్గు ఛత్రపతి శివాజీ యువజన సంఘం అధ్యక్షులుగా మొద్దు యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో సమావేశమైన యువజన సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మొద్దు యాదగిరి, ఉపాధ్యక్షులుగా మద్ది శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులుగా పెద్దబాయ్ శేఖర్, మంగళీ హరీష్, కోశాధికారిగా జెనిగె వినోద్, కార్యదర్శులుగా కూచరి శ్రీకాంత్, మొద్దు వంశీ, కావాలి రవికిశోర్, గుంటి మల్లేష్, కొమరబండ ప్రశాంత్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు నరేందర్ పాల్గొన్నారు.

## సీఐ మహేందర్‌రెడ్డి సేవలకు విశిష్ట అవార్డు

**ఘట్‌కేసర్, జనవరి 26, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో మెరుగైన సేవలు అందించిన ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డికి విశిష్ట అవార్డు లభించింది. శుక్రవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా సీఐ ప్రశంసాపత్ర ం అందుకున్నారు. 2023 డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఘట్‌కేసర్, పోచారం ఐటీసీ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మెరుగైన ఎన్నికల విధులు నిర్వర్తించినందుకు గాను ఇన్‌స్పెక్టర్‌కు విశిష్ట (మెరిటోరియాస్) అవార్డును కలెక్టర్ బహుకరించారు. భవిష్యత్‌లో ప్రజలకు ఇంకా మెరుగైన పోలీస్ సేవలను అందించాలని సూచించారు.





కలెక్టర్ గౌతమ్ నుంచి ప్రశంసాపత్ర ం అందుకుంటున్న దృశ్యం